**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ.17-12-2021.**

## <u>భారీగా నిషేధిత ఖైనీ తరలిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్</u>

**<u>నిందితుడి వద్ద నుండి రూ.3,54,375/-లు విలువ గల 23625 మీరజ్ ఖైనీ పాకెట్లు స్వాధీనం చేసుకున్న టాస్క్ఫోర్స్</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజల ఆరోగ్యాన్ని హాని కల్గిస్తున్న గుట్కా, ఖైనీ వంటి అమ్మక దార్లపై ఉక్కుపాదంమోపి గుట్కా, ఖైనీ అమ్మకాలను నియంత్రించడానికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించడం జరుగుతుంది.

ఈ క్రమంలో భాగంగా విజయవాడ, భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిషేధిత ఖైనీలను ఒక ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ద్వారా హైదరాబాద్ నుండి దిగుమతి చేసుకున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమోహన్ మరియు వారి సిబ్బందితో ది.17.12.2021వ తేదీన విజయవాడ, భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వద్ద తనిఖీలు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి నిషేధిత ఖైనీ **సుమారు రూ.3,54,375/-లు విలువ గల 23625 మీరజ్ ఖైనీ పాకెట్లు స్వాధీనం** చేసుకోవడం జరిగింది.

**<u>అదుపులోకి తీసుకున్న నిందితుడి వివరాలు:</u>**

1) ఉయ్యూరు, శివాలయం వీధికి చెందిన నంబూరి సుబ్బారావు(44)

విచారణలో...పై నిందితుడు ఉయ్యూరులోని శివాలయం వీధి నందు కిరాణా దుకాణం నడుపుకుంటూ ఉంటాడు. ఇతను హైదరాబాదు నుండి ప్రైవేటు ట్రాన్స్ పోర్టుల ద్వారా వేరే వేరే వస్తువులుగా చూపించి నిషేధిత పొగాకు ఉత్పత్తులైన గుట్కా ఖైనిలను రవాణా ద్వారా దిగుమతి చేసుకుని విజయవాడ నగరంలో వేర్వేరు షాపులకు విక్రయిస్తూ అక్రమార్జన చేస్తున్నాడు. సదరు వ్యక్తి భవానీపురంలో గల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసు ద్వారా నిషేధిత పొగాకు ఉత్పత్తులైన ఖైనీలను దిగుమతి చేసుకున్నాడని గుర్తించి టాస్క్ ఫోర్స్ పోలీసు వారు సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకుని అతని వద్ద నుండి నిషేధిత ఖైని ఉత్పత్తులను స్వాధీన పరుచుకోవడం జరిగింది. సదరు వ్యక్తి నిషేధిత గుట్కా, ఖైని ఉత్పత్తుల విక్రయం, తరలించడం మరియు నిల్వ చేయడానికి సంబంధించిన పాత కేసులలో ముద్దాయిగా ఉన్నాడని గుర్తించడమైనది.

ఈ సందర్భంగా ఖైనీలను తరలిస్తున్న నిందితుడిని గుర్తించి పట్టుకున్న టాస్క్ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

--x--